సాక్షి చిత్తూరు

మంగళవారం। 14। మే। 2024



పలకరిస్తూ.. పరిశీలిస్తూ!

పుంగనూరు కొత్తయిండ్లు హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మంత్రి పెద్దిరెడ్డి పరిశీలించారు. - 8లో



ఉద్యోగాలకు 'రైట్ రైట్'

తిరుపతిలోని అలిపిరి డ్రైవింగ్ స్కూల్‌లో అర్హులైన వారికి 32 రోజుల పాటు డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు. - 8లో



ఏనుగుల దాడిలో పంటల ధ్వంసం

తవణంపల్లె మండలం నరకల్లు వద్ద సోమవారం ఏనుగులు దాడి చేసి పంటలు నాశనం చేశాయి. - 8లో

న్యూస్‌రీల్

16 నుంచి గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు



తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 16 నుంచి 24వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ నెల 15వ తేదీ సాయంత్రం చేపట్టే అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలకు అవసరమైన ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రోజూ ఉదయం 7 నుంచి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుంచి 9 గంటల వరకు స్వామివారి వాహన సేవలు జరగనున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో రోజూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

స్వామి వారి వాహన సేవలు

శ్రీగోవిందరాజస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలి రోజు 16న ఉదయం ధ్వజారోహణం, రాత్రి పెద్ద శేష వాహన సేవలు జరగనున్నాయి. 17న ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం, 18న సింహ వాహనం, ముత్యపు పందిరి వాహనం, 19న కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనంపై స్వామి వారు ఊరేగుతూ భక్తులకు దర్శనమివ్వనున్నారు. 20వ తేదీ ఉదయం పల్లకీ సేవ, రాత్రి గరుడ వాహన సేవ నిర్వహిస్తారు. 21న హనుమంత వాహనం, గజ వాహనం, 22న సూర్య ప్రభ, చంద్రప్రభ వాహన సేవలు నిర్వహించనున్నారు. 23న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వ వాహన సేవ, 24న ఉదయం చక్రస్నానం, రాత్రి చేపట్టే ధ్వజావరోహణంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

అడుగడుగునా అరాచకం

సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలి.. రక్తపాతం సృష్టించైనా అనుకూల ఫలితం రాబట్టాలి.. దాడులు చేసైనా అనుకున్నది సాధించాలి.. ఇదే లక్ష్యంతో టీడీపీ అభ్యర్థులు ప్రణాళిక రూపొందించుకున్నారు. సోమవారం పోలింగ్ రోజున తొలి గంటలోనే ఓటరు నాడి పచ్చనేతలకు అర్థమైపోవడంతో ఎక్కడికక్కడ అరాచకాలకు తెగబడ్డారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు.. నాయకులను టార్గెట్ చేసుకుని మారణాయుధాలతో అల్లర్లకు పాల్పడ్డారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఓటింగ్ శాతం తగ్గించేందుకు యత్నించారు. ప్రశాంతంగా సాగుతున్న పోలింగ్‌ను రక్తసిక్తంగా మార్చేశారు.

- ఓటమి భయంతో టీడీపీ దాడులు
- జిల్లాలో రెచ్చిపోయిన పచ్చ గూండాలు
- పోలింగ్ కేంద్రాల వద్ద యథేచ్ఛగా దౌర్జన్యాలు
- గుడిపాలలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్‌పై హత్యాయత్నం
- కుప్పంలో భారీగా పోలైన దొంగ ఓట్లు
- ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన వైఎస్సార్‌సీపీ నేతలు
- పలుచోట్ల పోలింగ్ సిబ్బంది సహకారంతో అక్రమాలు



పూతలపట్టు నియోజకవర్గం పేటపల్లెలో పోలీసులపై దౌర్జన్యం చేస్తున్న టీడీపీ నేతలు

సాక్షి, చిత్తూరు : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో టీడీపీ నేతలు యథేచ్ఛగా ఘర్షణలకు పాల్పడ్డారు. ఓటమి భయంతో అడుగడుగునా అరాచకాలు సృష్టించారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు, నేతలే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. జిల్లావ్యాప్తంగా ఓటర్లను భయాందోళనకు గురిచేశారు. పోలింగ్ శాతం పెరగకుండా ఓటర్లను కట్టడి చేసేందుకు శతవిధాలా ప్రయత్నించారు. తద్వారా వైఎస్సార్‌సీపీ మెజారిటీ తగ్గించేందుకు కుట్ర చేశారు. సోమవారం ఉదయం పోలింగ్ మొదలైనప్పటి నుంచి సాయంత్రం ముగిసే వరకు జిల్లా అంతటా ఇలాంటి పరిస్థితే కొనసాగింది.

పోలింగ్‌కు అంతరాయం

చిత్తూరులో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు ఎక్కడికక్కడ పోలింగ్ కేంద్రాల్లో చొరబడ్డారు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న మిట్టూరు పోలింగ్ కేంద్రం వద్ద అడ్డుకోవడంతో సీకే బాబు వెలుపలకు వచ్చారు. దీనిపై ఇద్దరి మధ్య కొంత వాగ్వాదం జరిగింది. జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది.

కుప్పంలో దొంగ ఓట్లు

కుప్పంల నియోజకవర్గంలో టీటీడీ నేతలు భారీగా దొంగ ఓట్లు వేయించారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 163వ పోలింగ్ బూత్‌లో తన ఓటు ఎవరో వేశారని గాయత్రి అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా పోలింగ్ కేంద్రాల్లో ఇలాంటి పరిస్థితే కనిపించింది. తమ ఓట్లు ముందుగానే ఎవరో వేసేశారని, ఓటమి భయంతోనే దొంగ ఓటర్లతో టీడీపీ ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు తెరతీసిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ ఓట్లను అడ్డుకున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులపై కూడా టీడీపీ నేతలు దూషణలకు దిగారు.

పలమనేరులో అక్రమాలు

పలమనేరులో వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఓటర్లు ఉండడంతో టీడీపీ నేతల్లో గుబులు పుట్టుకుంది. పోలింగ్ సిబ్బంది ద్వారా టీడీపీ నేతలు తమ చేతివాటం చూపారు. వైఎస్సార్‌సీపీకి పడే ఓట్లను సిబ్బంది సహకారంతో దారి మళ్లించారు. ఈ కుట్రను పసిగట్టిన ఓటర్లే సంబంధిత పోలింగ్ సిబ్బందితో గొడవకు దిగారు. తాము చెప్పిన గుర్తు కాకుండా మరో గుర్తుకు ఎలా వేయిస్తారు?అంటూ ఆందోళనకు చేపట్టారు. దీనిపై ఓటర్ల నుంచి ఫిర్యాదులు రావడంతో అలాంటి సిబ్బందిని గుర్తించిన అధికారులు వెంటనే విధుల నుంచి తప్పించారు. కొందరు పోలింగ్ సిబ్బంది తీరుపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు అభ్యంతరం తెలిపారు. దీనిపై ఇరువర్గాల మధ్య వాగ్వాదం నడిచింది.



కత్తిపోట్లకు గురైన వైఎస్సార్‌సీపీ ఏజెంట్ సురేష్

పోలింగ్ కేంద్రంలోనే హత్యాయత్నం

చిత్తూరు నియోజవర్గం గుడిపాల మండలం మందికృష్ణాపురం పోలింగ్ బూత్ నంబర్ 220లో వైఎస్సార్‌సీపీ ఏజెంట్ సురేష్‌రెడ్డి (48) పై టీడీపీ నేత చంద్ర హత్యాయత్నం చేశాడు. ముందస్తు పథకం ప్రకారమే కత్తితో పోలింగ్ కేంద్రానికి వచ్చిన దుండగుడు ఏజెంట్‌పై ఒక్కసారిగా దాడి చేసి కత్తితో పొడిచి పారిపోయాడు. పోలింగ్ కేంద్రం ఆవరణలో జరిగిన ఈ ఘటనతో అప్పటికే క్యూలో వేచి ఉన్న ఓటర్లు భయభ్రాంతులై పరుగులు తీశారు. తీవ్ర రక్తస్రావంతో పడిపోయిన బాధితుడిని వైఎస్సార్‌సీపీ నేతలు, పోలీసులు ఆస్పత్రికి తరలించారు.

నగరిలో మితిమీరిన ఆగడాలు

నగరి నియోజకవర్గంలో టీడీపీ నేతల ఆగడాలు మితిమీరిపోయాయి. స్థానిక కొత్తపేట పోలింగ్ బూత్‌లో ఓటర్లు తమకు అనుకూలంగా లేరని గ్రహించి వారిని భయపెట్టేందుకు యత్నించారు. దాదాపు నియోజకవర్గంలో తమకు వ్యతిరేక పవనాలు వీస్తున్న ప్రాంతాల్లో అరాచకాలకు పాల్పడ్డారు.

జీడీనెల్లూరులో దౌర్జన్యం

జీడీ నెల్లూరు టీడీపీ అభ్యర్థి థామస్ పదుల సంఖ్యలో బౌన్సర్లను వెంటబెట్టుకుని హల్‌చల్ చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ సంఖ్యలో అనుచరగణంతో సంచరిసత్తూ ఓటర్లను భయాందోళను గురిచేశారు.ఈ క్రమంలో కార్వేటినగరం మండంలోని అన్నూరు పోలింగ్ బూత్ వద్ద థామస్ దౌర్జన్యాలకు ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి అభ్యంతరం తెలిపారు. తమిళనాడు నుంచి ప్రైవేట్ సైన్యం తీసుకురావడంపై మండిపడ్డారు. దీనిపై థామస్ బెదిరింపులకు దిగడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. అలాగే క్యూఆర్ కోడ్‌తో కూడిన స్లిప్పులతో ఓటర్లను థామస్ ప్రలోభపెట్టారు. ఈ స్లిప్‌తో ఎక్కడకు వెళ్లినా రూ.5వేలకు కొనుగోలు చేసుకోవచ్చని ఓటర్లను నమ్మిస్తూ పంపిణీ చేశారు.

పూతలపట్టులో దాడులు

పూతలపట్టు నియోజకవర్గంలో టీడీపీ నేతలు గూండాగిరీ ప్రదర్శించారు. పేట అగ్రహారంలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్ రవినాయుడిపై టీడీపీ నేతలు మూకుమ్మడిగా దాడులకు తెగబడ్డారు. ఓటర్లను ఎక్కడికక్కడ భయభ్రాంతులకు గురి చేశారు.

పుంగనూరులో ఓటర్ల కట్టడికి యత్నం

పుంగనూరులో మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని టార్గెట్‌గా చేసుకుని టీడీపీ వర్గీయులు అల్లర్లు సృష్టించారు. ఈ నియోజవర్గంలో ఎన్నికలు ఏకపక్షంగా సాగే అవకాశం ఉండటంతో ఓటర్లను ఎక్కడికక్కడ కట్టడి చేసేందుకు ప్రయత్నాలు చేశారు. లెక్కకు మించి గూండాలను రంగంలోకి దించి ప్రజలను భయాందోళనకు గురిచేశారు. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రాలేని పరిస్థితి కల్పించారు.పైగా ఈవీఎంలు సైతం పదేపదే మొరాయించడంతోనూ పోలింగ్ కూడా ఆలస్యమైంది.



చిత్తూరు జిల్లాలో అసెంబ్లీ స్థానాల్లో పోలింగ్ శాతం



11.84% | 25.81% | 44.50% | 61.94% | 76.10%

దళితులపై టీడీపీ దాష్టీకం

- అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి దాడులు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు



పోలీసుల రాకతో పరారవుతున్న పచ్చమూకలు

శ్రీరంగరాజపురం : టీడీపీకి ఓటు వేయలేదనే నెపంతో దళిత గ్రామాలపై పచ్చమూకలు దాడులకు పాల్పడ్డాయి. సోమవారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిపివేసి మరీ దళితులను చితకబాదారు. వివరాలు.. శ్రీరంగరాజపురం మండలం పుల్లూరు పంచాయతీలో టీడీపీ నేతలు ఆదివారం ప్రచారం చేసేందుక వచ్చారు. అయితే ఎన్నికల నిబంధనల మేరకు ప్రచారం చేయకూడదు కాబట్టి తమ గ్రామంలో తిరిగేందుకు వీల్లేదంటూ స్థానికులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన టీడీపీ నేతలు ఎన్నికలు అయిన తర్వాత మీ సంగతి తేలుస్తామని హెచ్చరించారు. అన్నట్టుగానే సోమవారం పోలింగ్ ముగిసిన తర్వాత అర్ధరాత్రి మారణాయుధాలతో దళితులపై ఒక్కసారిగా దాడి చేశారు. మేం చెప్పినట్లు టీడీపీకి ఓటేయకుండా, మీ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తారా అంటూ ఇళ్లలోకి దూరి మరీ దాడులు చేశారు. వారి ఇళ్లలో వస్తువులను ధ్వంసం చేశారు. ఓ ఇంట్లో నిండు గర్భిని నిద్రిస్తుండగా కనీస మానవత్వం కూడా లేకుండా తలుపులు పగులగొట్టారు. వాషింగ్‌మిషన్, వంటగదిలో సామాన్లు నాశనం చేశారు. ఓ దళితుడు నిర్వహిస్తున్న దుకాణం తలుపు బద్దలుగొట్టి రూ.లక్ష నగదు సైతం దోచుకెళ్లారు. దీనిపై దళితులు భయాందోళనకు గురయ్యారు. సకాలంలో పోలీసులు రావడంతో పచ్చమూకలు కాలికి బుద్ధిచెప్పాయి. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ సత్తిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





టీడీపీ నేతల దాడిలో ధ్వంసమైన కిటికీ అద్దాలు, మోటార్‌బైక్







సదుం : ఓటేసిన మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి కుటుంబసభ్యులు, కార్వేటినగరం : డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నగరి : మంత్రి ఆర్‌కే రోజా కుటుంబసభ్యులు

ఫలితం.. నిక్షిప్తం

- ముగిసిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్
- ఉదయం 7 గంటలకు నుంచే పోటెత్తిన ఓటర్లు
- పలు చోట్ల ఈవీఎంల మొరాయింపు
- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతం
- ఊపిరి పీల్చుకున్న జిల్లా యంత్రాంగం
- జూన్ 4న కౌంటింగ్



ఓటు హక్కు వినియోగించుకుంటున్న కలెక్టర్ షణ్మోహన్



పుంగనూరులోని పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



సహాయకుడితో వీల్‌చైర్‌పై ఓటేసేందుకు వస్తూ..



ఎలాగైనా ఓటేస్తా.. నా బాధ్యత నెరవేరుస్తా..

చిత్తూరు కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం పోలింగ్‌తో ప్రధాన ఘట్టం ముగిసింది. ఇక కౌంటింగ్ మాత్రమే మిగిలింది. జిల్లాలోని ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. చెదురుమదురు ఘటనలు మినహా అంతటా ప్రశాంతంగా పూర్తైంది. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో 6 గంటల సమయానికి ఓటర్లు ఉండడంతో వారందరికీ టోకెన్లు ఇచ్చి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ క్రమంలో కుప్పం, నగరి, పలమనేరు, ఇతర నియోజకవర్గాల్లో పోలింగ్ పూర్తి అయ్యేందుకు ఆలస్యం అవుతుందని అధికారులు వెల్లడించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంది. కలెక్టరేట్‌లోని వెబ్‌కాస్టింగ్ సెంటర్ నుంచి అబ్జర్వర్లు, జిల్లా ఎన్నికల అధికారి షణ్మోహన్, ఎస్పీ మణికంఠ పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. పలుచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్‌కు అంతరాయం ఏర్పడింది. టెక్నికల్ అసిస్టెంట్లు వెంటనే వాటిని సరిచేసి పోలింగ్‌ను పునరుద్ధరించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో జిల్లా యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఎన్నికల ఫలితాలు నిక్షిప్తమైన ఈవీఎంలను భారీ బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచేందు చర్యలు చేపట్టింది.

ఇక ఓట్ల లెక్కింపే..

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపును జూన్ 4వ తేదీన నిర్వహించనున్నారు. ఈ మేరకు చిత్తూరు సమీపంలోని ఎస్వీసెట్ ఇంజినీరింగ్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. పోలింగ్ ముగిసన తర్వాత ఈవీఎంలను ఎస్వీసెట్ కౌంటింగ్ కేంద్రానికి తరలించనున్నారు. అక్కడ ప్రత్యేక గదులలో మూడంచెల భద్రతలో ఈవీఎంలను భద్రపరచేందుకు ఏర్పాట్లు చేశారు.

అంచనాల్లో అభ్యర్థులు

అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. జూన్ 4వ తేదీన ఫలితం తేలనుంది. సోమవారం పోలింగ్ ముగియడంతో ఆయా పార్టీల అభ్యర్థులు గెలుపోటముల అంచనాల్లో మునిగిపోయారు. పోలింగ్ కేంద్రాలు, సామాజిక వర్గాల వారీగా లెక్కలు వేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అయితే సంక్షేమ, అభివృద్ధిని ప్రజలకు చేరువ చేసిన వైఎస్సార్‌సీపీ వైపే ఓటర్లు అధిక శాతం మొగ్గుచూపినట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు.











ఓటు హక్కు వినియోగించుకున్న చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ, కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి భరత్, చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి



క్లుప్తంగా

వేర్వేరు చోట్ల మద్యం పట్టివేత



నిందితుడి అరెస్ట్ చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

కార్వేటినగరం: వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం సమీపంలో అక్రమంగా తరలిస్తున్న 432 సీసాల మద్యం పట్టుబడింది. సోమవారం ఈమేరకు ఎక్సైజ్ సీఐ లక్ష్మీదుర్గయ్య వివరాలు వెల్లడించారు. టాటా ఏస్ వాహనంలో మద్యం తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి రూ.54 వేల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాహనం డ్రైవర్ చొక్కా ప్రతాప్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు వివరించారు. అలాగే వెదురుకుప్పం మండలంలోని గోవింద వారిపల్లెకు చెందిన మల్లికార్జున అక్రమంగా నిల్వచేసిన 32 కర్ణాటక మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసునమోదు చేసినట్లు చెప్పారు. దాడుల్లో ఎస్‌ఐలు నాగరాజు, భారతి, హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్ కార్తీక్, ఢిల్లీబాబు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఏజెంట్‌పై టీడీపీ నేతల దాడి




సైదాపురం పోలింగ్ కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న ప్రజలు

సైదాపురం : దొంగ ఓట్లు వేస్తుండగా అడ్డుకున్న వైఎస్సార్‌సీపీ ఏజెంట్‌పై టీడీపీ నేతలు మూకుమ్మడిగా దాడికి దిగారు. సైదాపురం మండలం 142 పోలింగ్ బూత్‌లో దళితవాడకు చెందిన కందలి వెంకటేష్ వైఎస్సార్‌సీపీ ఏజెంట్‌గా ఉన్నారు. ఈ బూత్‌లో ఒకరికి బదులు మరొకరితో ఓటువేయించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నించారు. దాన్ని వెంకటేష్ అడ్డుకున్నారు. దీంతో అతనిపై టీడీపీ నేతలు కక్ష పెంచుకున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఆ గ్రామానికి చెందిన టీడీపీ నేతలు చెరుకూరి పెద్దమునెయ్య, కందేరి నారాయణ మరికొంత మంది కలసి దాడిచేసి గాయపరిచారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నేతలు పోలింగ్ కేంద్రం వద్ద నిరసనకు దిగారు. సీఐ, ఎస్‌ఐ అక్కడికి చేరుకుని వారితో చర్చించారు. బాధితుడు వెంకటేష్‌కు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

WANTED
Gym Trainer's & Receptionist
79893 36630
83338 51296

వైద్యం.. కాదిక భారం

- ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిన జగన్ ప్రభుత్వం
- కొత్తగా అందుబాటులో విలేజ్ హెల్త్ క్లినిక్స్
- ఆధునిక సౌకర్యాలతో హెల్త్ సెంటర్లు
- పరిపుష్టిగా వైద్యులు, వైద్య సిబ్బంది, మందులు
- హెల్త్ సెంటర్లలో పూర్తి స్థాయిలో ల్యాబ్‌లు
- మందుల కొరత నిల్



తిరుపతి తుడా: వైద్యరంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. పేదలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు వైద్య రంగం ముఖ చిత్రాన్నే మార్చివేశాయి. టీచింగ్ ఆసుపత్రులు మొదలు అర్బన్, విలేజ్ హెల్త్ సెంటర్లను పరిపుష్టం చేసింది. వైద్యరంగ చరిత్రలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా పూర్తిస్థాయి వైద్యులు, వైద్య సిబ్బంది నియామకాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. రోగులకు ఇచ్చే మందులు సైతం పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి. రోగులకు రక్తపరీక్షలు చేయడానికి ఆధునిక సౌకర్యాలతో ల్యాబ్‌లు తెచ్చారు. అంతటితో ఆగక ప్రభుత్వం ఇళ్ల వద్దకే వైద్యసేవలు అందించేందుకు 2022లో 'జగనన్న ఆరోగ్య సురక్ష', 'ఫ్యామిలీ ఫిజీషియన్' అమలుకు శ్రీకారం చుట్టింది. జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో 2000 ఇళ్ల పరిధిలో 2 మెగా హెల్త్ క్యాంపులను నిర్వహించి అన్ని రకాల ప్రాథమిక వైద్యపరీక్షలు చేసింది. ఫలితంగా వైద్యం కోసం గ్రామీణులు వ్యయ ప్రయాసలకోర్చి మండల కేంద్రాలకు వచ్చే అగత్యం తప్పింది. భవిష్యత్‌లో వీటి ఫలితాలు అద్భుతంగా ఉంటాయని, దీర్ఘకాలిక వ్యాధులకు ఆదిలోనే చెక్ పెట్టవచ్చని వైద్య నిపుణులు చెప్పారు.

గ్రామీణులకు సంజీవినిగా హెల్త్ క్లినిక్‌లు

రాష్ట్రంలో తొలిసారిగా విలేజ్ హెల్త్ క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో క్షేత్రస్థాయిలో వైద్యపరీక్షలు నిర్వహిస్తారు. అక్కడ ఏవైనా అనారోగ్య సమస్యలు గుర్తిస్తే విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో ప్రాథమిక వైద్యం అందిస్తారు. కొంచెం తీవ్రమైన వ్యాధులను గుర్తిస్తే వారిని ఏరియా ఆసుపత్రులు లేదా జిల్లా అసుపత్రులకు తరలించి చికిత్స చేస్తున్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో వైద్యులు, వైద్యసిబ్బంది అందుబాటులో ఉంటూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారు. తిరుపతి జిల్లాకు ఏకంగా 439 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు మంజూరయ్యాయి. కొన్ని సొంత భవనాల్లో (ప్రభుత్వ భవనాల్లో) వీటిని నిర్వహిస్తుండగా 385 కొత్త భవనాలను నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో ఇప్పటికే 102 విలేజ్ హెల్త్ క్లినిక్స్ భవనాలను ప్రారంభించి అందుబాటులోకి తెచ్చింది. మిగిలిన భవన నిర్మాణాలు వివిధ దశల్లో పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ రెండు వైద్య సేవల కార్యక్రమాల ద్వారా తిరుపతి జిల్లా వ్యాప్తంగా లక్షలాదిమందికి వైద్య పరీక్షలు చేస్తున్నారు.

వైద్య రంగంలో చారిత్రక నిర్ణయం

దేశంలో మరెక్కడాలేని విధంగా రాష్ట్రంలో ఆరోగ్య సురక్ష , ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం సత్ఫలితాలను ఇచ్చాయి. స్థానికంగానే ప్రజలకు చేరువై మెరుగైన వైద్యం అందుతుండంతో రోగులకు ఆర్థిక భారం తప్పింది. 2022లో ప్రారంభమైన ఈ 2 ఆరోగ్య కార్యక్రమాల ద్వారా ఇంటింటికీ వెళ్లి వైద్య సేవలను తీసుకెళ్లారు. జిల్లా వ్యాప్తంగా 2 పర్యాయాల ఆరోగ్య సురక్ష ద్వారా లక్షలాదిమందికి వైద్యసేవలను అందించారు. జనరల్ ఫిజీషియన్, ఆర్థో, గైనిక్, స్త్రీల వైద్యనిపుణులు ఆరోగ్యసురక్ష కేంద్రానికి వెళ్లి స్థానికంగా ప్రజలకు వివిధ వైద్యపరీక్షలు నిర్వహించారు. రోగుల ఆరోగ్య వివరాలను డేటాల రూపంలో నిక్షిప్తం చేశారు. భవిష్యత్‌లో ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉందో ముందే గ్రహించి వారిని అప్రమత్తం చేస్తున్నారు. హెల్త్ డేటా ఆధారంగా వారికి అవసరమైన మందులు అందజేస్తున్నారు.

ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి వేగంగా విస్తరిస్తోంది. కానీ ఆ స్థాయిలో వైద్య సౌకర్యాలు పెరగలేదు. కార్పొరేట్ ఆస్పత్రులున్నా పేదలకు పెనుభారంగా మారుతున్నాయి. ఆర్థిక సమస్యలతో పలువురు ప్రాణాలమీదికి తెచ్చుకునే పరిస్థితి ఎదురవుతోంది. ఇలాంటి పరిస్థితి ఉండకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. పేదలకు కార్పొరేట్ తరహా ఉచిత వైద్యం అందించాలని నిర్ణయించింది. విస్తరిస్తోన్న జనాభాకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల సంఖ్య పెంచాలని నిర్ణయించింది. అదనంగా ఏడు పీహెచ్‌సీలు, ఒక డయాగ్నోస్టిక్ సెంటర్ అందుబాటులోకి తెచ్చేందుకు ఇప్పటికే అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే విశాఖ, తిరుపతి నగరాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికచేసి పట్టణవైద్యాన్ని మరింత మెరుగుపరిచింది.

తిరుపతిలో వైద్యం ఇలా ...

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పేద, మధ్య తరగతి ప్రజలు అధికం. ఆధ్యాత్మిక నగరానికి వలసజీవుల సంఖ్య పెరుగుతోంది. వీరి ఆరోగ్యానికి తగ్గ స్థాయిలో యూపీహెచ్‌సీ సెంటర్లు లేవు. ఇరవైయేళ్ల క్రితం అవసరాలకు తగ్గట్టుగా నిర్మించిన యూపీహెచ్‌సీలే ఇప్పటికే పెద్ద దిక్కుగా ఉండేవి. తిరుపతి నగరం ఎంతగానో విస్తరించినా నాడు అందుబాటులో 9 హెల్త్ సెంటర్లు మాత్రమే ఉండేవి. దీనిపై దృష్టి సారించిన ప్రభుత్వం తిరుపతికి మరో 6 హెల్త్ సెంటర్లు అవసరమని మంజూరు చేసింది. ఇటీవల కాలంలో 4 అర్బన్ హెల్త్ సెంటర్లు ప్రారంభించారు. ఒక్కో సెంటర్‌ను రూ.90లక్షలతో ఏర్పాటు చేశారు. కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు పట్టణ పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఒక్కో అర్బన్ సెంటర్‌లో రిసెప్షన్, డాక్టర్ చాంబర్, ల్యాబ్ మెడికల్ స్టోర్, మెడికల్ వార్డు, రెండు టాయ్‌లెట్లు, విశ్రాంతగదులు ఉండేలా వీటిని నిర్మించారు.

అత్యాధునిక డయాగ్నోస్టిక్ సెంటర్

రాయలసీమలో వైద్యరంగానికి తిరుపతి కేంద్రబిందువుగా ఉంటోంది. వివిధ ఆరోగ్యసమస్యలతో రోజూ వందలాది మంది తిరుపతికి వస్తుంటారు. రాయలసీమ పెద్దాసుపత్రిగా సేవలందిస్తున్న తిరుపతి రుయాలో రోజూ సగటున 1200 మంది వరకూ ఓపీ సేవలకు వస్తుంటారు. అర్బన్ హెల్త్‌సెంటర్లలో మరో 800 వరకు ఓపీ సేవలకు వస్తున్నారు. వ్యాధి నిర్ధారణకోసం ప్రస్తుతం అర్బన్ హెల్త్‌సెంటర్‌లలో 19 రకాల పరీక్షలు, రుయాలో అదనంగా మరిన్ని రక్తపరీక్షలు చేస్తున్నారు. ఖరీదైన, మరిన్ని వైద్యపరీక్షలను నిర్వహించే వ్యవస్థను 2022లో ప్రభుత్వం తీసుకొచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. పొరుగు రాష్ట్రాల్లోని మహానగరాలకు వెళ్లి పరీక్షలు చేయించుకునే అవసరం లేకుండా అత్యాధునిక సెంట్రల్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను రూ.3కోట్లతో రుయా ప్రాంగణంలో నిర్మించారు. ఇది మరో రెండుమూడు నెలల్లో అందుబాటులోకి రానుంది. అన్ని రకాల రక్తపరీక్షలతో పాటు ఎక్స్‌రేతోపాటు ఎంఆర్ఐ, సీటీ, మూలగ మార్పిడి..ఇత్యాది ఖరీదైన వైద్య పరీక్షలను ఇక ప్రజలు ఉచితంగా పొందనున్నారు.



రోగులకు ఆరోగ్య కిట్‌లు అందిస్తున్న తిరుపతి డీఎంహెచ్‌ఓ శ్రీహరి తదితరులు (ఫైల్)

జిల్లాలో అందుబాటులో ఉండే అర్బన్ హెల్త్ సెంటర్లు	26
అందుబాటులో ఉన్న వైద్యులు	26
స్టాఫ్ నర్సులు 52	టెక్నీషియన్లు 26
ఫార్మసిస్టులు 26	డేటా ఎంట్రీ ఆపరేటర్లు 26
యూపీహెచ సీలో అందుబాటులో ఉండే మందులు	172 రకాలు
ల్యాబ్‌లు 26	ల్యాబ్‌లో చేసే పరీక్షలు మొత్తం 19

విలేజ్ హెల్త్ క్లినిక్స్ వివరాలు

- ప్రాజెక్టు ఉద్దేశం : గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను విస్తరించడం
- ప్రారంభించింది : 2022లో
- జిల్లా వ్యాప్తంగా మంజూరైన మొత్తం విలేజ్ హెల్త్ క్లినిక్స్: 439
- వీటి నిర్వహణ కోసం మంజూరు చేసిన కొత్త భవనాలు : 385
- ఇప్పటివరకు పూర్తి చేసుకున్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు: 102
- వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలు : 283
- కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు: 439

జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాల వివరాలు

పీహెచ్‌సీలు 62	యూపీహెచ్‌సీలు 26
కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 10	ఏరియా ఆసుపత్రులు 2
టీచింగ్ ఆసుపత్రి 1	పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉండే మందులు 105 రకాలు
నర్సులు 185	
టెక్నీషియన్లు 56	పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉన్న వైద్యులు 124
ల్యాబ్‌లు : 62	

పట్టణవైద్యం మరింత మెరుగు

- తిరుపతి నగరంలో 6 అర్బన్ హెల్త్ సెంటర్ల మంజూరు
- ఇందులో అందుబాటులోకి 4 యూపీహెచ్‌సీలు
- రుయాలో అత్యాధునిక సెంట్రల్ డయాగ్నోస్టిక్ సెంటర్



గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌లు



తిరుపతిలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష క్యాంపులో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న తిరుపతి మేయర్ శిరీష (ఫైల్)

ఏనుగుల దాడిలో పంటల ధ్వంసం

తవణంపల్లె : మండలంలోని సరకల్లు గ్రామం వద్ద పంటలపై సోమవారం ఏనుగుల గుంపు దాడి చేసి నాశనం చేసినట్లు ఎఫ్ఎస్ఓ జయశేఖర్ తెలిపారు. సమీప అటవీప్రాంతం నుంచి సుమారు 11 ఏనుగులు పొలాల్లోకి చొరబడి రమేష్ అనే రైతుకు చెందిన మామిడి చెట్లు, కంచె, రాతి కూసాలను ధ్వంసం చేశాయన్నారు. అలాగే ఎస్టీ కాలనీకి చెందిన రాణెమ్మ పొలంలో మామిడి చెట్లను విరిచేసినట్లు వెల్లడించారు. రైతు ఎలకారయ్య అరటి చెట్లను నాశనం చేసినట్లు వివరించారు. ఏనుగుల సంచారంపై సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పలకరిస్తూ.. పరిశీలిస్తూ!



కల్లూరులో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

పుంగనూరు/పులిచెర్ల (కల్లూరు) : పుంగనూరు కొత్తయిండ్లు హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మండుటెండలో ఓటర్లు బారులుతీరిన విషయాన్ని గమనించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్లను గంటల తరబడి ఎండలో నిలబెట్టడంపై మండిపడ్డారు. దీనిపై స్పందించిన అధికారులు వెంటనే ఓటర్లను పోలింగ్ కేంద్రం ఆవరణలోనికి అనుమతించారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించారు. ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే కల్లూరు ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అక్కడ ఓటింగ్ సరళిని పరిశీలించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు మురళీధర్, షకూర్, ఎస్ఎస్ రెడ్డి ప్రకాష్, అలీభాయ్, షౌకత్‌అలీ,పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

నేదురుమల్లితో ఎస్ఐ దురుసు ప్రవర్తన



నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడుతున్న డీఎస్పీ పైడేశ్వరరావు

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి నియోజకవర్గంలో సోమవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది. వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వెంకటగిరి పట్టణంలోని అమ్మవారిపేట విశ్వోదయ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించడానికి వచ్చారు. బూత్‌లోకి వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలిస్తుండగా అక్కడికి చేరుకున్న ఎస్ఐ ప్రసాద్ ఆయనతో దురుసుగా ప్రవర్తించారు. పోలింగ్ బూత్ నుంచి బయటకు వెళ్లాలని ఆదేశించారు. దీంతో నేదురుమల్లి ఎస్ఐపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అభ్యర్థినని, పోలింగ్ సరళిని పరిశీలించే హక్కు ఉంటుందని తెలిపారు. తననే బయటకు వెళ్లాలని పేర్కొనడం ఎంత వరకు సబబని, సామాన్య ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎక్కడ ఉంటుందని మండిపడ్డారు. డీఎస్పీ పైడేశ్వరరావు అక్కడికి చేరుకుని నేదురుమల్లికి సర్దిచెప్పారు. దీంతో సమస్య సద్దుమణిగింది. ఎస్ఐ తీరుపై స్థానికులు మండిపడ్డారు. అదేవిధంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మధ్యాహ్నం ప్రాంతంలో రాపూరులోని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
■ 10th/Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, BLIS, MA, M.Com, MSC, MCA, MBA, MLIS, Dip, B.Tech, M.Tech, M.phil, Ph.D.,BNYS,BPT: 9032030124.

SINGLE SITTING
■ SINGLE SITTING : 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., M.B.A, BBA, BCA, B.Tech., D.Ed., B.Ed., Agriculture, Pharmacy, Nursing, (For Drop outs /Back Logs) from recognised Universities. Exams in May/June Cont: ✆ : 73383 76874

Real Estate

FLAT FOR SALE
■ YERPEDU to వెంకటగిరి IIT, IIS తుడా అప్రూవ్డ్ వెంచర్ నందు Sft. 888, వాంపల్లి సర్కిల్ Sft. 500 తక్షణ గృహనిర్మాణంనకు అనువైన Flats కలవు. ఫోన్ : 99660 66111

Wanted
■ ప్రముఖGovt.(R) Co.కి మండలాల వారిగా పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్, మేనేజర్స్ కావలెను.అ:10th-డిగ్రీ.జీ:22,000-30,000. ట్రైనింగ్ ఇవ్వబడును. ✆ 8008830057.

■ ATN's జూనియర్ కాలేజ్ నందు పని చేయుటకు ఆఫీస్ అటెండర్ Floor Incharge నాన్ టీచింగ్ స్టాఫ్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. 9848789698, 9963053520.

■ లాడ్జిలో పనిచేయుటకు రూం బాయ్స్ కావలెను. సంప్రదించండి: శ్రీ వైకుంఠం డీలక్స్ లాడ్జి రైల్వే స్టేషన్ రోడ్డు, తిరుపతి, సెల్: 9441531290.

■ నెల్లూరు పరిసర ప్రాంతాలలోని కంపెనీలలో సెక్యూరిటీ గార్డ్స్, ఆఫీసర్స్, మేనేజర్స్‌గా పని చేయుటకు అనుభవం కలిగిన వారు కావలెను. జీతం: 12000-20000. సెల్: 98417 40000.

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 95026 15217

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9948666206,9573833520.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బుల ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఉద్యోగాలకు రైట్‌రైట్

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. చదువుకుని డ్రైవింగ్ ఫీల్డ్‌పై ఆసక్తి ఉన్న వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి హెవీ డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేస్తోంది. ఇందులో భాగంగానే 2021లో తిరుపతి అలిపిరి డిపో పరిధిలో ప్రత్యేక డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు ఇక్కడ 26 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చింది. ఇక్కడ శిక్షణ పొందిన 416 మందికి హెవీ డ్రైవింగ్ లైసెన్స్‌లు జారీచేసింది. సర్టిఫికెట్లు పొందిన ప్రతిఒక్కరూ ఏదో ఒకచోట సెటిలయ్యి.. కుటుంబాలకు బాసటగా నిలిచారు.

- ఆర్టీసీ నేతృత్వంలో డ్రైవింగ్ స్కూల్స్‌లో శిక్షణ
- తిరుపతి అలిపిరి డిపోలో డ్రైవింగ్ స్కూల్
- మూడేళ్లలో జిల్లాలో 416 మందికి వెవీ డ్రైవింగ్ లైసెన్స్‌లు
- 236 మందికి స్థానిక ఆర్టీసీ డిపోల్లోనే ఉద్యోగాలు
- ఇప్పటికే 26 బ్యాచ్‌లకు శిక్షణ పూర్తి
- త్వరలో 27వ బ్యాచ్‌కి శిక్షణ



అలిపిరి డ్రైవింగ్‌లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు

తిరుపతి అర్బన్: తిరుపతిలోని అలిపిరి డిపోలో ఆర్టీసీ నేతృత్వంలో 2021 మార్చిలో డ్రైవింగ్ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ అర్హత కలిగిన వారికి 32 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. అలాగే మెకానిజంలోనూ పట్టు సాధించేలా చర్యలు చేపడుతున్నారు. ఒక్కో బ్యాచ్‌కి 16 మంది చొప్పున ఇప్పటి వరకు 26 బ్యాచ్‌లకు శిక్షణ పూర్తిచేశారు. శిక్షణ పొందిన 416 మందికి హెవీ డ్రైవింగ్ లైసెన్స్ జారీచేశారు. మరో నాలుగు రోజుల్లో 27వ బ్యాచ్‌కి శిక్షణ ప్రారంభించడానికి అధికారులు సిద్ధమవుతున్నారు.

ఉద్యోగ'మస్తు'

శిక్షణ తీసుకుని హెవీ డ్రైవింగ్ లైసెన్స్ పొందిన 416 మందికి ఉద్యోగాలు లభించాయి. ఇందులో 116 మంది తిరుపతి టూ తిరుమల విద్యుత్ బస్సుల్లో పనిచేస్తున్నారు. మరో 120 మందికి జిల్లాలోని 11 డిపోల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో డ్రైవర్లుగా పనిచేయడానికి అవకాశం కల్పించారు. ఇంకో 105 మంది పక్క రాష్ట్రాల్లో కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రాలో హెవీ లైసెన్స్‌లో డ్రైవింగ్ ఫీల్డ్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు. 25 మంది విదేశాలకు వెళ్లి ఉద్యోగం చేసుకుంటున్నారు. మొత్తంగా శిక్షణ పొందిన ఎవ్వరూ ఖాళీగా లేకుండా ఉద్యోగాలు చేసుకుంటున్నారు.



హెవీ డ్రైవింగ్ లైసెన్స్ సర్టిఫికెట్లు పొందుతున్న డ్రైవర్లు



డ్రైవింగ్ స్కూల్ బస్సులో శిక్షణ పొందుతున్న యువకుడు

ఒక్కో జిల్లాకు ఒక్కో డ్రైవింగ్ స్కూల్

రాష్ట్ర ప్రభుత్వం 2021 నుంచి 2024 మార్చి వరకు 25 జిల్లాల్లో 10,400 మందికి ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్స్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. శిక్షణతోపాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ జారీచేస్తున్నారు. ఒక్క ఆర్టీసీలోనే మూడేళ్లలో డ్రైవింగ్ స్కూల్స్ ద్వారా 10,400 కుటుంబాలకు ఉద్యోగావకాశాలు కల్పించారు.

రెండు రోజుల్లో దరఖాస్తులు



తిరుపతి అర్బన్: ఇప్పటి వరకు 26 బ్యాచ్‌లకు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కోసం శిక్షణ పూర్తిచేశాం. మరో రెండు రోజుల్లో 27వ బ్యాచ్‌కి దరఖాస్తులు ఆహ్వానిస్తాం. ఆ మేరకు డిపో మేనేజర్ హరిబాబు కసరత్తు చేస్తున్నారు. అనంతరం శిక్షణ ప్రారంభిస్తాం. శిక్షణ సమయంలో అవసరమైన మేరకు అన్ని వసతులు కల్పిస్తాం. చిన్న పాటి సమస్యలు లేకుండా వారికి ఏర్పాట్లు చేపడుతున్నాం.

– రాము, డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు

చక్కటి అవకాశం



హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కోసం తిరుపతిలోని అలిపిరి డ్రైవింగ్ స్కూల్‌లో చక్కగా శిక్షణ ఇస్తున్నారు. దీంతో పలువురు ఆర్టీసీలో ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఇంకొందరు విద్యుత్ బస్సు డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. నేను ప్రైవేటుగా ఉద్యోగం చేసుకుంటున్నాను. ఇక్కడ శిక్షణ ఎంతో బాగుంది. అలిపిరి స్పెషల్ ఏంటంటే డ్రైవింగ్‌తో మెకానిజంలోనూ శిక్షణ కల్పించడం. ఇది ఎంతో సంతోషాన్నిస్తోంది.

–కే.మురళి, గోపికృష్ణ, అలిపిరిలో శిక్షణ పొందినవారు